ఎమ్మెల్సీ గెలుపునకు కృషి చేస్తా : గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర-పాడేరు : ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కూటమి అభ్యర్థి ఎంపికపై శుక్రవారం అమరావతి ఉండవల్లి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నివాసంలో జరిగిన సమావేశంలో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎవరిని ప్రకటించినా మా నియోజకవర్గం నుండి ఎంపీటీసీలను తీసుకొచ్చి ఓట్లు వేయించి గెలిపించడానికి మా వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు. నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఎన్డీఏ కూటమి అభ్యర్థి కి మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి గెలిపించాలని ఆమె కోరారు.

ఓ గిరిజనేతరుడా మేమున్నాం... దర్జాగా ఇల్లు కట్టుకో...!

- పాడేరు పంచాయతీ డిఎల్‌పిఓ వ్యవహార శైలి...
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, చంటి

విశాలాంధ్ర-పాడేరు : మేమున్నాం... మీకేం భయం... దర్జాగా ఇల్లు కట్టుకో ఓ గిరిజనేతారుడా అది ప్రభుత్వ స్థలమా మరొకటి అనే భయమే నీకు లేదు అనే చందంగా వ్యవహరిస్తున్న పాడేరు పంచాయతీ డిఎల్‌పిఓ అధికారుల వ్యవహారమని ఏఐవైఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,చంటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ ప్రకటనలో వారు మాట్లాడుతూ అల్లూరి జిల్లా కేంద్రము పాడేరునడిబొడ్డున ఉన్న డిఎల్పిఓ ఆఫీస్ పక్కన అనుకోని ఉన్న ప్రభుత్వ స్థలం డిఎల్‌పిఓ ఆఫీసులో ఉన్న కొంతమంది, పంచాయతీ ఆఫీసువారు కలిసి అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారని, అందులో గిరిజనేతరుడికి ఎలా ఇంటి పన్ను ఇచ్చారో ఆదివాసులకు సమాధానం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాడేరు పట్టణంలో విచ్చలవిడిగా దర్జాగా గిరిజనేతరులు ఇల్లులు కట్టుకుంటుంటే వారికి ఇంటి పన్నులు, ఎల్పిసిలు ఇవ్వడం వారికి మరింత ప్రోత్సహిస్తూ అక్రమ కట్టడాలకు అడ్డుఅదుపు లేకుండా పోతుందన్నారు. దీనిపై జిల్లా అధికారులు దృష్టి సారించి, గిరినేతరులతో కుమ్మక్కై అక్రమ కట్టడాలకు ప్రోత్సహిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మోదపల్లి కాఫీ తోటలను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : పాడేరు మండలం లోని మోదపల్లి కాఫీ తోటలను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ శనివారం పరిశీలించారు. కాఫీ పంట, పల్పింగ్, పార్చ్మెంట్, అమ్మకాలు తదితర వివరాలపై కాఫీరైతులతో చర్చించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు కలెక్టర్ తో మాట్లాడుతూ గ్రామంలో ఎఫ్ పి ఓ లుగా ఏర్పాటు అయ్యామని, మా గ్రూపులకు డీజిల్ పల్పర్ యూనిట్లు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా పంట దిగుబడి కోసం నిచ్చెనలు సరఫరా చేయాలని కోరారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రం మరమ్మతులకు గురైందని, దానిని బాగు చేయించాలని, గ్రామం నుండి కాఫీ తోటల వరకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిరియాల కోసం సిల్వర్ ఓక్ మొక్కలు నాటే సందర్భంలో వాటితోపాటు, మామిడి నేరేడు మొక్కలు పెంచాలని సూచించారు. అదేవిధంగా కాఫీ తోటలలో అంతర పంటగా అత్యధిక లాభాలు వచ్చే జాజికాయ, జాపత్రి, లవంగాలు, యాలకులు లాంటి ఇతర స్పైసెస్ మొక్కలు వేయడం ద్వారా అధిక లాభాలు సంపాదించవచ్చని సూచించారు. కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసి ట్రయల్ బేసెస్ లో జాజికాయ, యాలకులు లాంటి మొక్కలు పెంచడానికి గల అవకాశాలను అధ్యయనం చేస్తామని కలెక్టర్ తెలిపారు.

రైతులకు కావలసిన బేబీ పల్పర్ యూనిట్లు, డీజిల్ యూనిట్లు, నిచ్చెనలు వివిధ పథకాల ద్వారా అందించటానికి గల అవకాశాలను పరిశీలించాలని స్పైసెస్ బోర్డ్ సీనియర్ క్షేత్ర అధికారి బి. కళ్యాణి , జిల్లా ఉద్యాన అధికారి రమేష్ కుమార్ రావులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమేష్ కుమార్ రావు, స్పైసెస్ బోర్డ్ సీనియర్ క్షేత్ర అధికారి బి కళ్యాణి, ఎఫ్ ఏ ఓ, న్యూఢిల్లీ తరపున ఎస్ టి డి ఎఫ్ ఎండ్ లైన్ సర్వే చేపట్టిన పి. సామ్ రత్నాకర్ ఫిలిప్స్, స్థానిక ఎఫ్ పి ఓ అధ్యక్షులు కే సూరిబాబు, కార్యదర్శి బి దేవి, రత్నాకర్ రాజు, కాఫీ, మిరియాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్వారీకి కొమ్ముకాస్తున్న అధికారులు

- ప్రజల బాగోగులు గాలికొదిలేసిన మైనింగ్ అధికారులు
- ఫార్మాలిటీస్ ప్రాధాన్యంగా నిలిచిన వైనం : సీపీఐ నాయకులు అమర్

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం కోట్నాపల్లి పంచాయతీ కొత్తవలసలో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారి బాధిత గ్రామాలలో సీపీఐ నాయకులు గ్రామ ప్రజలతో అనేకమార్లు సమావేశాలు నిర్వహించారు. మీడియా ముఖంగా అధికారుల దృష్టికి గ్రామల్లో జరుగుతున్న పరిణామాలపై అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ విషయం పై సీపీఐ నాయకులు అమర్ మీడియా వారితో మాట్లాడుతూ కొట్నాపల్లి వద్ద కొత్తవలస గ్రామం నందు నల్ల రాయి క్వారీ లో రాయిని హైవే నిర్మాణానికి వినియోగిస్తున్నామని బినామీ గిరిజన పేరుతో అనుమతులును 3 సంవత్సరాలని గ్రామస్థులని మబ్బి పెట్టి దొంగ సంతకలతో కొంత మంది స్థానిక గిరినజన వ్యక్తులతో కుమ్మకై ఒప్పందాలు కుదుర్చుకుని దొంగ గ్రామ సభగా సృష్టించి, గ్రామ తీర్మానంగా సృష్టించారు. దొంగ సంతకాలని నెలకొల్పారు. ఈ విషయంపై హుకుంపేట ఎమ్మార్వో సర్వే చేయమని వీఆర్వోని పంపగా నిజం నిర్ధారణ అయింది. గ్రామస్థులతో మాట్లాడి ప్రజల స్టేట్మెంట్‌ని కూడా తీసుకోవటం జరిగింది. గ్రామ సభలో పెట్టిన సంతకాలు మావి కావు అని వీఆర్వోతోపాటు మీడియా ముఖంగా కూడ తెలిపారు. ఆయునప్పటికి ఈ క్వారీ నిర్వహణ నిలుపుదల చేయకుండా అధికారులు నిమ్మకునీరెత్తినట్టు చోద్యం చూస్తున్నారు. అంటే వారికి ముడుపులు అందాయి అనుకోవటంలో సందేహమే లేదు అనిపిస్తుంది. ఏదిఏమైనప్పటికి 6గ్రామాల ప్రజలు ఇబ్బందికి గురవుతున్న ప్పుడు క్వారీ నిర్వహణ నిలుపుదల చేయాలి. కానీ చోద్యం చూస్తున్నారు అంటే భారీ మొత్తంలో అధికారులకు అందాల్సినవి అందినవి అని అనుకోవాల్సి వస్తుంద న్నారు. హైవే నిర్మాణంకి వ్యతురేకులం కాము అని అక్కడి ప్రజలు చెప్తున్నారు. కానీ బ్లాస్టింగ్స్ వలన కాలుష్యం వల్ల స్థానిక గిరిజన ప్రజల పంట పొలాలు దెబ్బతింటున్నాయి అని వాపోతున్నారని అన్నారు. భారీ ఎత్తున బాంబులు బ్లాస్టింగ్స్ చేయడం వలన భారీఎత్తున శబ్దం, బ్లాస్టింగ్ వాయువులు గ్రామాలపై వెదజల్లడం జరుగుతున్నదన్నారు. అలానే పెద్దఎత్తున దుమ్ము ధూళి చుట్టుపక్కల గ్రామాలపై కప్పుకుంటుందని, ఈ గాలిని పిలుస్తున్న గిరిజన చిన్నారులు ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. అలానే భారీఎత్తున బాంబు బ్లాస్టింగ్ జరిగినప్పుడు పెద్ద పెద్ద శబ్దాలకు చిన్నారులు, ముసలివాళ్ళు, విద్యార్థులు, ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి బయందోళనకు గురికావడం జరిగుతుందని అన్నారు. గుండె అదరడం ఊపిరితిత్తి సమస్యలు, కిడ్నీ సమస్యలు, గర్భం కోల్పోవడం, పుట్టేటటువంటి పిల్లలకు వినికిడి శక్తి కోల్పోవడం వంటి ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుయన్నారు. అక్కడ ఉన్నటువంటి భూగర్భ జలాలు కూడా కలుషితమయ్యే ప్రమాదం ఉందని, నీరు తాగి జబ్బులు పాలు అవుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారన్నారు. గ్రామాలలో పశుసంపద కూడా అనారోగ్యం బారిన పడి చనిపోతున్నాయని అన్నారు. కావున జిల్లా వైద్య అధికారులు తక్షణమే స్పందించి కోట్నాపల్లి క్వారీ నిర్వాహన వలన నష్టం జరుగుతున్న బాధిత గ్రామాలు అయినటువంటి కోట్నపల్లి, కొత్తవలస, సువ్వాపడు, చక్రిపుట్, మారేలా, పందిమెట్ట, మత్స్యపురం, పెద్దగరువు తదితర గ్రామాలలో మెడికల్ క్యాంపు లు నిర్వహించాలని ఆయన అన్నారు. అక్కడ అనారోగ్య సమస్యలను గుర్తించి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.అధికారులు మైనింగ్ వారికి ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తూ గిరిజన ప్రజలకు నష్టం చేకూర్చే పనులకు శ్రీకారం చుడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ఒక వైపు ఇసుక మాఫీయా, ఎర్రమట్టి మాఫియా వారు కూడా పెద్దఎత్తున సహజ సంపదని దోచుకుపోతున్నరని వీటి పై అధికారుల వైఖరి సున్యం అని అన్నారు. లంచాలకు మరుగడిన అధికారులు అభివృద్ధికి ఎక్కడ తోడ్పడుతారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రత్యేక నిజాయితీ కలిగిన అధికారిని నియమించి కోట్నపల్లి క్వారీపై చర్యలు తీసుకునేలా చూడాలని వేడుకుంటున్నామని అన్నారు.

గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో వర్కర్స్‌ని శాంక్షన్ పోస్టుల ద్వారా భర్తీ చేయాలి

పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాడేరు ఐటిడిఏ వద్ద ధర్నా

విశాలాంధ్ర-పాడేరు... గిరిజన వసతి గృహాలలో వర్కర్స్ ని శాంక్షన్ పోస్టుల ద్వారా ప్రభుత్వం భర్తీ చేయాలనీ, ఇంటర్, డిగ్రీ హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు మస్తాన్, నాగభూషణ్, అల్లూరి జిల్లా కన్వీనర్ కె. రాజశేఖర్, బాబ్జి, చిన్నాబాబు, దేవదాస్ పాడేరు ఐటిడిఏ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ కాలేజీ హాస్టల్ వర్కర్లను సాంక్షన్ పోస్ట్ ల ద్వారా భర్తీ చేయకపోవడం వల్ల ప్రభుత్వ నుంచి విద్యార్థులకు వచ్చే 53 రూపాయల మెస్ ఛార్జీల నుంచి కట్ చేసి సంక్షేమ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్స్ కి నెలనెలా హాస్టల్ వార్డెన్స్ జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని వల్ల ఎస్సీ,బీసీ సంక్షేమ వసతి గృహాలకు పూర్తి భిన్నంగా గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో మెనూ అమలవుతుందన్నారు. గతంలో ఎస్సీ,బీసీ,ఎస్టీ ఈ మూడు వెల్ఫేర్ వసతి గృహాలకు ఒకే రకమైన మెను అమలు అయ్యేది. కానీ ఈ రకంగా గిరిజన వసతి గృహాలలో శాంక్షన్ పోస్ట్ లు లేకపోవడం వల్ల వార్డెన్స్ విద్యార్థులకు పెట్టే భోజనంలో మెనూని తగ్గించి వర్కర్స్ కి జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విధంగా ఉండటం వల్ల విద్యార్థులునష్టపోతున్నారన్నారు. కాబట్టి ఇప్పటికైనా గిరిజన సంక్షేమ వసతి గృహాలలో వర్కర్స్ ని శాంక్షన్ పోస్ట్ లు ద్వారా భర్తీ చేసి వాళ్ళకి ప్రభుత్వమే జీతాలు ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య గా ఐటిడిఏ పిఓ, ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన శాఖా మంత్రిని కలిసిన మండల టిడిపి నాయకులు

విశాలాంధ్ర-జీకే వీధి : సాలూరులో గిరిజనశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని క్యాంప్ ఆఫీసులో గూడెం కొత్తవీధి మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పుత్తూరు కొండలరావు, మహేష్, శ్రీను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెదవలస గవర్నమెంట్ హైస్కూల్ హాస్టల్ వసతి ,అలాగే సిమెంట్ రోడ్లు, బీటీ రోడ్లు, మంచినీటి సమస్యల ఇతర పనుల కోసం మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు.

వాలీబాల్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-జీకే వీధి : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్‌బర్దార్ సూచనల మేరకు జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.అప్పలనాయుడు, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అశోక్‌కుమార్, ఎస్సై కే.అప్పలసూరిలు వారి సిబ్బందితో జీకే వీధి పంచాయతీలోని టంగుల గొంది గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు ఆదివాసి దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి యువతకు వాలీబాల్ కిట్ పిల్లలకు పుస్తకాలు ప్లాంక్ లను ఇవ్వడమైనదిన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి యువత పిల్లలు పాల్గొన్నారు.

ఏపీని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యం

- 100 కిలోల గంజాయి స్వాధీనం, ఐదుగురు అరెస్ట్
- ఆటో, ద్విచక్ర వాహనం సీజ్
- ఇన్‌చార్జ్ ఏఎస్‌పి జగదీష్ అడహళ్లి వెల్లడి

విశాలాంధ్ర-చింతపల్లి : ఒరిస్సా రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మన్య ప్రాంతం మీదుగా మైదాన ప్రాంతానికి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 102 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అందుకు బాధ్యులైన ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు రంపచోడవరం ఏ ఎస్పీ, చింతపల్లి ఇంచార్జ్ ఏఎస్పీ జగదీష్ అడహళ్లి అన్నారు. మండలంలోని చింతపల్లి పోలీస్ సర్కిల్ పరిధిలోని అన్నవరం పోలీస్ స్టేషన్ లో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, అన్నవరం ఎస్సై రాజారావులతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో డిజిపి ద్వారకా తిరుమల రావు ఆదేశాల మేరకు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సూచనల మేరకు గంజాయి నిర్మూలనకు తమ శాఖ కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా అన్నవరం ఎస్ఐ రాజారావుకు అందిన ముందస్తు సమాచారంతో లోతుగెడ్డ వంతెన వద్ద తన సిబ్బందితో మాటువేసి వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా అటుగా వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనాలను తనిఖీ చేయగా వాటిలో 102 కిలోల గంజాయి పట్టుబడిందన్నారు. దీనికి సంబంధించి జి మాడుగుల మండలం ఏడు చావళ్ల గ్రామానికి చెందిన మర్రి శివరావు, చింతపల్లి మండలం లోతుగడ్డ గ్రామానికి చెందిన చిక్కం ప్రసాద్, బందబయలు గ్రామానికి చెందిన కుందేటి నాగేశ్వరరావు, చెరుకుం పాకల గ్రామానికి చెందిన ఎల్లేటి అర్జున్, దోమల గుంది గ్రామానికి చెందిన బాబు అనే ఐదుగురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి 102 కిలోల గంజాయితో పాటు ఆటో, ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని ఐదుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన గంజాయి విలువ ఐదు లక్షల రూపాయలు ఉంటుందని, బహిరంగ మార్కెట్లో దీని విలువ నాలుగైదు రెట్లు అధికంగా ఉంటుందని భావిస్తున్నామన్నారు. ఈ గంజాయి ఒరిస్సా నుండి కాకినాడ వరకు రవాణా చేస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న సూత్రధారులను త్వరలోనే గుర్తించి త్వరలోనే వారిని కూడా అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. గంజాయి సాగు, రవాణాలకు ఎవరు పాల్పడినా వారిపై కఠిన తరమైన శిక్షలు ఉంటాయన్నారు. దొరికిన వాళ్ళనే గాక అందుకు బాధ్యులైన ప్రతి ఒక్కరిని శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ లో దాదాపు గంజాయిని నియంత్రించడం జరిగిందని, ఆ వ్యాపారానికి అలవాటు పడిన కొంతమంది ఇతర రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా అక్రమ రవాణాకు పాల్పడుతుండడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరం పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తిచేసి త్వరలోనే ప్రారంభిస్తా : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు రూరల్ : పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నారని గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం మధ్యాహ్నా సాలూరు ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. రోగులను పరామర్శించడానికి వచ్చేవారు ఉండేందుకు వీలుగా నిర్మించిన విశ్రాంతి గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మంత్రి అయిన తరువాత మొదటిసారి ఆసుపత్రికి వచ్చినప్పుడు బాలింతలు పసిపిల్లలకు పాలు ఇచ్చేందుకు అనువైన స్థలం లేకపోవడంతో అవస్థలు పడతాన్ని చూసి చలించి పోయానన్నారు. వెంటనే కలెక్టర్‌తో మాట్లాడి త్వరితగతిన షెడ్‌ని నిర్మించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ ఆసుపత్రులలో కోట్లాది రూపాయలు ఖర్చుచేసి అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చుతున్నారన్నారు. అన్నిరకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధుకారులకు సూచించారు. నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి మిగులు పనులను త్వరలో పూర్తిచేసి ఆసుపత్రిని ప్రారంభిస్తామన్నారు. ఇకముందు గిరిశిఖర గ్రామాల గర్భిణీలను ప్రసవ సమయంలో డోలీమోతతో మైదాన ప్రాంతానికి తరలించవలసిన అవసరం లేదన్నారు. వారందరినీ ఏడవ నెలలోనే గిరిజన గర్భిణీల వసతిగృహంలో చేర్పించి ప్రసవం అయ్యాక తల్లీ,బిడ్డను సురక్షితంగా వారి గ్రామాలకు పంపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సురక్షిత రహదారి సౌకర్యంలేని రెండువేల గ్రామాలకు రోడ్లు నిర్మించేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నా రన్నారు. సాలూరు ఏరియా ఆసుపత్రిలో కార్పరేట్ స్థాయి వైద్యం అందించేలా పని చేయాలని వైద్యులను కోరారు.డ ఆసుపత్రి అభివృద్ధికి తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పేదలకు వైద్యం అందించడంలో అలసత్వం ఉండకూడ న్నారు. అనంతరం ఒకేషనల్ కళాశాలలో విద్యను అభ్యసిస్తూ సాలూరు ఏరియా ఆసుపత్రిలో ఏఎన్‌ఎం, ల్యాబ్ టెక్నీషన్ కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఒకేషనల్ కోర్సులలో ప్రవేశం కల్పించి శిక్షణ ఇప్పిస్తున్న శ్రీవెంకటేశ్వర ఒకేషనల్ కళాశాల కరస్పాండెంట్ జగదీష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రత్నకుమారి, వైద్యులు కాశీ విశ్వనాథ్, తెదేపా పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్, కౌన్సిలర్ లక్ష్మీజీ, నాయకులు మత్స శ్యాం, అక్కాన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపిన ప్రశాంత్

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని జోగంపేట గ్రామానికి చెందిన బొమ్మినాయిని లక్ష్మణరావు-గంగమ్మల పెద్దకుమారుడు బొమ్మినాయిని ప్రశాంత్‌కు వికలాంగ పెన్షన్ డబ్బులను ఆన్లైన్ ద్వారా ఈనెల 4న చెల్లించి పెన్షన్ రద్దు కాకుండా నిలిపిన రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్‌ఆర్‌ఐ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు పెన్షన్ దారుడు కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. మూడునెలలపాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోతే రద్దవు తుందన్న దృష్ట్యా తమిళనాడు రాష్ట్రంలోని తిరుచ్చినపల్లిలో ఎంబిఏ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రశాంత్ చదువురీత్యా ఇంటికి దూరంగా ఉండటంతో మూడు నెలల నుండి పెన్షన్ తీసుకోలేదు. తన పెన్షన్‌పై రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు వివరించగా ఆయన తక్షణమే స్పందించి తన సమస్యను పరిష్కారం చేస్తానని వెంటనే వాట్సాప్ ద్వారా తనకు తెలిపారన్నారు. మంత్రి ఇచ్చినమాట ప్రకారం స్పందించి రాష్ట్ర అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో వారు మెమో జారీచేసి తనకు పెన్షన్ ఆన్లైన్ ద్వారా అందించే చర్యలు తీసుకున్నార న్నారు. గతంలో కరెంట్ షాక్‌తో కూడా కుడిచేయి పోగొట్టుకున్న తనకు వచ్చే పెన్షన్ నిలుపుదల కాకుండా ఎన్డిఏ ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవడం పట్ల ప్రశాంత్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర విద్యాశాఖమంత్రి లోకేష్‌కు, రాష్ట్ర సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు, పార్వతీపురం బొబ్బిలి ఎమ్మెల్యేలు బోనెల విజయ్‌చంద్రకు, బేబీ నాయన లకు, రాష్ట్ర జిల్లా అధికారులకు ప్రశాంత్‌తోపాటు అతని కుటుంబ సభ్యులు లక్ష్మణరావు, గంగమ్మ, మనోహర్ వెంకటరమణలు, జోగంపేట గ్రామ పెద్దలు ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇటువంటి సమస్య పరిష్కారం జరుగుతుందన్న నమ్మకాన్ని ఒమ్ము చేశారని తెలిపారు.

నేడు వట్టిగడ్డ ద్వారా నీరు విడుదల

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండల జీవనాడయిన ఒట్టిగడ్డ రిజర్వాయర్ నీటిని నేడు ఆదివారం ఉదయం కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి విడుదల చేయనున్నారు. ప్రస్తుతం రిజర్వాయర్లో 382 అడుగుల నీటిసామర్థ్యం ఉన్నదని నీటిపారుదల శాఖఅధికారులు తెలిపారు. నేడు ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో మండలంలోగల టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు,కార్యకర్తలు , రైతులుపాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల టీడీపీ కన్వీనర్ పళ్ళ రాంబాబు కోరారు.

మాతా, శిశు ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలి

వ్యాదుల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాలి : డిప్యూటీ డిఎం&హెచ్‌ఓ

విశాలాంధ్ర-బెలగాం : ప్రజారోగ్యమే ద్యేయంగా ఆరోగ్య కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని డిప్యూటీ డిఎం&హెచ్‌ఓ డాక్టర్ టి. జగన్మోహన్‌రావు సూచించారు. పార్వతీపురం మండలం వెంకటరాయుడు పేట గ్రామాన్ని శనివారం ఆయన సందర్శించారు. గ్రామంలో జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాదుల ప్రభావం ఏమైనా ఉందా, శానిటేషన్ తీరు, స్ప్రేయింగ్ నిర్వహణ తదితర వాటి వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. వైద్య సిబ్బంది నిర్వహించిన సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఆర్సిహెచ్, ఎంసిపి రికార్డుల్లో గర్భిణీలు, పిల్లల టీకాల గడువు తేదీలను, టీకాలు వేస్తున్న తేదీలతో సరిచూసారు. గర్భిణిలతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రం అందజేస్తున్న పౌష్టికాహారం వినియోగిస్తున్న విధానంపై అడిగి తెలుసుకున్నారు. పిల్లలు, గర్భిణిల్లో రక్త హీనత, బరువు తక్కువ ఉండే స్థితి లేకుండా అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అనంతరం అక్కడ ప్రజలతో డాక్టర్ జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో గానీ, ప్రస్తుతం గానీ ఎవరైనా సీజనల్ వ్యాదులకు గురయ్యారా అని అడిగారు. త్రాగడానికి వినియోగిస్తున్న నీరు గురించి తెలుసుకొని ఎప్పటికప్పుడు నీటి స్వచ్ఛత పరీక్షలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పలు రకాల వ్యాదుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రైడే అందరూ పాటించాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ జయగౌడ్, ఎఎన్ఎం రామలక్ష్మి, ఆశ కార్యకర్త, సిహెచ్ డబ్ల్యూ తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలుచేయాలి

ప్రభుత్వాన్ని కోరిన గిరిజన సంక్షేమ సంఘం

విశాలాంధ్ర-బెలగాం : ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్ కుమార్‌లు కోరారు. ఈమేరకు వారు మాట్లాడుతూ పాడేరులో మెడికల్ కళాశాల, కొమరాడ మండలం లోని "పూర్ణపాడు-లాబేసు" వంతెన, పాలకొండ ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణం నిర్దిష్టమైన కాల వ్యవధిలో పూర్తి చేయాలని కోరారు. అలాగే సీతంపేట ఐటిడిఎ పరిధిలో పసుపు ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తావించకపోయినా "షెడ్యూల్డ్" గ్రామాల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేయాలని విజ్ఞప్తి చేసారు. కురుపాంలోని "గిరిజన ఇంజనీరింగ్ కళాశాల" కూడా పూర్తి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజన సంస్థల్లో ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని డిమాండ్ చేసారు. అకస్మాత్తుగా ఐటిడిఎ పిఓల బదిలీల నేపథ్యంలో ఐఏఎస్ లనే ఐటిడిఎ పిఓలుగా నియమించాలని కోరారు. సచివాలయంలో పనిచేస్తున్న ఎఎన్ఎంలను గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, కళాశాల వసతి గృహంలో నియమించే కన్నా గతంలో తెలుగుదేశం ప్రభుత్వం"ఆదివాసీ ఆరోగ్యం" పేరుతో నియమించిన ఎఎన్ఎంలనే తిరిగి నియమించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-బెలగాం : గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న సంఘటనలో యువకుడు మృతి చెందాడు. పార్వతీపురం పట్టణ ఎస్ఐ రవీంద్ర రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం జిల్లా కొత్త గాజువాక, గణేష్ నగర్ కు చెందిన షేక్ రోషన్ (26) గత 6 సంవత్సరాలుగా పట్టణంలోని బంగారమ్మ కాలనీలో సీలింగ్ పనులు చేసుకుంటూ నివాసముంటున్నాడు. శుక్రవారం రాత్రి తన పనులు ముగించుకొని వెంకంపేట గ్రామం నుంచి తన స్కూటీపై పార్వతీపురం వస్తుండగా బెలగాం శివారులో గల విశ్వవిజ్ఞానం పాఠశాల వద్దకు రాగానే పార్వతీపురం నుండి నర్సిపురం వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈసంఘటనలో రోషన్ తలకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. రక్తపుమడుగులో ఉన్న అతనిని గమనించిన స్థానికులు వెంటనే ఆటోలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు తనిఖీ చేసి అప్పటికే మృతి చెందాడని తెలిపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తనే దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ రవీంద్రరాజు తెలిపారు.

గిరిజన సహకార సంస్థ ఉత్పత్తులను కలెక్టర్, జేసీ, ఐటిడిఏ పిఓలు పరిశీలన

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా పార్వతీపురం మన్యంజిల్లా గిరిజన సహకార సంస్థ ఏర్పాటుచేసిన స్టాల్ ను జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ సేధు మాధవన్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు, పార్వతీపురం కురుపాం ఎమ్మెల్యేలు విజయ్ చంద్ర జగదీశ్వరి లతోపాటు జిల్లా అధికారులు సందర్శించి వాటి గూర్చి అడిగి తెలుసుకున్నారు. గిరిజన సహకార సంస్థ అమ్మే వస్తువులను వారు కొనుగోలు చేశారు. గిరిజనులు తయారు చేస్తున్న వస్తువులను కొనుగోలు చేస్తూ వాటిని జిసిసి ద్వారా అమ్మకాలు చేయడం జరుగుతుంది జిసిసి డివిజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్ తెలిపారు. జిసిసి ఉత్పత్తులకు మంచి గిరాకి కూడా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జిసిసి ఉద్యోగులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవో రాహుల్‌కుమార్ రెడ్డి బదిలీ నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ పిఓ రాహుల్ కుమార్ రెడ్డిని పశ్చిమ గోదావరి జిల్లా జేసీ గ బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయన బదిలీ లో నిలిపివేయాలని గిరిజన ప్రజాసమైక్య ఆద్వర్యంలో ఐటిడిఏ ముఖ ద్వారం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వ హించారు. గిరిజన ప్రజాసమైక్య జిల్లా అధ్యక్షులు సవర మోహన్ పాల్ మాట్లాడుతూ వచ్చిన 15 రోజులు అవ్వకముందే బదిలి చెయడం అన్యాయం అని అన్నారు. వచ్చిన రోజు నుంచి గిరిజన అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గిరిజన యువతకు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ఆయన ఎంతో న్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలోగిరిజన ప్రజాసమైక్య ఉత్తరాంధ్రా జిల్లాల అధ్యక్షుడు సవర చిరంజీవులు పాల్గొని ప్రాజెక్ట్ అధికారి రాహుల్ కుమార్‌రెడ్డి బదిలీని నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆగస్టు 15 నిర్వహణకు నిధులు పెంపు హర్షణీయం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపడుతూ ఉందని దీనిలో భాగంగానే పంద్రాగస్టు వేడుకలు నిర్వహణకు పంచాయతీలకు పెద్దమొత్తంలో నిధులు కేటాయించడంపై మండల జనసేన పార్టీ అధ్యక్షులు ము లకాల సాయికృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపించడానికి డిప్యూటీ సీఎం కవన్ కళ్యాణ్ కృషి వెలకట్టలేమని అన్నారు. రాష్ట్రానికి పట్టుకొమ్మలైన పంచాయతీల అభివృద్ధి కొరకు నూతన విధివిధానాలతో రాష్ట్ర ప్రజల సుభిక్షం కొరకు అనుక్షణం ఆలోచిస్తూ ఉంటారని అన్నారు. మునుముందు రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి జరిగేలా మరిన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఓ ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు.

వాయిదా పడిన ఎన్నికలు ఈనెల 17న నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యంజిల్లాలో 15మండలాల పరిధిలో వాయిదాపడిన 18పాఠశాలల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలను ఈనెల 17న నిర్వహించడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినట్లు జిల్లావిద్యాశాఖ అధికారి పగడాలమ్మ తెలిపారు.1598 పాఠశాలలో 1580పాఠశాలలో ఎన్నికలు పూర్తయిన సంగతితెలిసిందే. మిగిలిన పాఠశాలల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్నిమండలాల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

సీతానగరం మండలంలో... వాయిదాపడిన 3 ఎస్ఎంసిలకు ఆగస్టు 17న ఎన్నికలు నిర్వహణ:మండలంలో గురువారం జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలను నిర్వహించేందుకు తగినసంఖ్యలో కోరం లేకపోవడం వలన వాయిదాపడిన నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,అంటిపేట, కొత్తవలస ప్రాథమిక పాఠశాలల్లో ఈనెల 17నఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓలు సూరిదేముడు, వెంకటరమణలు తెలిపారు.తాజా షెడ్యూల్ ను స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విడుదల చేసారని చెప్పారు. వాయిదా పడిన పాఠశాలల హెచ్ఎంలు శనివారం ఓటర్ల జాబితాను పాఠశాల నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించి తల్లిదండ్రులకి తెలియచేయాలన్నారు. ఈనెల 12వరకు అభ్యంతరాలను స్వీకరించాలని, ఆగస్టు 17న ఎన్నికలు తప్పకుండా నిర్వహించాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామనడం ఆనందదాయకం : పీఆర్టీయూ

విశాలాంధ్ర-బెలగాం : ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంచడాని కోసం అని మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబు అనడం సంతోషదాయకమని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్య నారాయణ అన్నారు. సపోర్టింగ్ ఆంధ్ర లెర్నింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ ప్రాజెక్టు అమలుకు సంబంధించి అధికారులతో మాట్లాడినప్పుడు ఐదు సంవత్సరాల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అధికారులను ఆదేశించడం సంతోషదాయకమని సూర్యనారాయణ తెలిపారు. జీవో నెంబర్ 117 రద్దు ద్వారా మాత్రమే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని, యువగళం పాదయాత్రలో మీరు ఇచ్చిన హామీని ఈ విద్యా సంవత్సరం నుండే అమలుచేయాలని సూర్యనారాయణ కోరారు. అంతేగాని పాఠశాలలను బలోపేతం చేయడం అనేది మాటలలో కాకుండా చేతల్లో చూపించాలని అందుకోసం ఉపాధ్యాయ సంఘం నాయకుల సూచనలు, అభిప్రాయాలను తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవ్వడం ఒక్క ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అందుకోసం ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిని తగ్గించాలని ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులకు బోధ నేతర పనులు నుండి తప్పించాలని విద్యామంత్రికి విన్నవిస్తున్నామని, విద్యావ్యాప్తి జరిగినట్లయితే సమాజం అభివృద్ధి చెందుతుందని అందుకోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాలేటి తవిటి నాయుడు, కాగాన విజయ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు భోగి రవికుమార్ పాల్గొన్నారు.

నేడు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-బెలగాం : విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన ఉన్న దాసరి నాగభూషణం భవనంలో తే11/08/2024దీ ఆదివారం ఉదయం 10.00 గంటలకు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి అత్యవసర సమావేశం కలదని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పార్లమెంట్ కన్వీనర్లు, అసెంబ్లీ కన్వీనర్లు, జిల్లా ఉద్యమ కమిటీ నాయకులు, రాష్ట్ర ఉద్యమ కమిటీ కన్వీనర్, కో-కన్వీనర్లు, జిల్లా అధికారి ప్రతినిధులు, రాష్ట్ర అధికార ప్రతినిధులు, వివిధ రాష్ట్ర హెూదాలో ఉన్నటువంటి బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. సమావేశంలో యాత్ర మీద "ప్రణాళిక- చర్చ" అనే అంశంపైన, "మీ ఆలోచన-సంఘం ఆచరణ"అనే కార్యక్రమం కూడా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే విజయనగరం చేరుకొని అక్కడ కొందరు రాష్ట్ర నాయకులు ఉన్నారని కావున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు.

రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడిని కలిసిన సురేష్‌కుమార్

విశాలాంధ్ర-పాడేరు : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు అరకు పర్యటనకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శిలు కోడ వెంకట సురేష్ కుమార్, కిల్లో సాయిరాంల తో పాటు పాడేరు మండల తెలుగు యువత అధ్యక్షులు డుంబ్బేరు విశ్వనాథం, పాడేరు మండల రైతు సంఘం అధ్యక్షులు కొంతెలి వెంకట ప్రసాద్, అరుకు ఆరాధన హెూటల్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దిస్సాల్వతో సన్మానించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ నియోజకవర్గంలో యువతి యువకులకు జరుగుతున్న సమస్యలపై చర్చించారు. జీవో నెంబర్ 3 పునరుద్ధీకరణ చేసి గిరిజన ప్రాంతంలో గిరిజనుల 100శాతం ఉద్యోగ కల్పనకు కృషి చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరగా జీవో నెంబర్ 3 పునారుద్ధీకర ఆ ఏవిధంగా చూడాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన శ్రీరామ్ చిన్నబాబు కచ్చితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి ఈ సమస్య పరిష్కారమాయే విధంగా నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి బాలు మాజీ ఎంపీపీ అమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ మండల స్థాయి సమావేశం

విశాలాంధ్ర-గంగవరం : భారతీయ జనతా పార్టీ మండల స్థాయి సమావేశం శనివారం గంగవరం మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షుడు సారపు పోతురాజు దొర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు స్వాతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ మండల సమావేశం శనివారం పార్టీ కార్యాలయంలో జరిగింది. భాజపా మండల అధ్యక్షులు సారపు పోతురాజు దొర ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు హర్ ఘర్, తిరంగా కార్యక్రమంలో భాగంగా తమ ఇళ్ల వద్ద ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి బిజెపి శ్రేణులు సమయత్వం కావాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పిలుపునిచ్చారన్నారు. ప్రజలందరూ కులమత బేధాలు లేకుండా పార్టీల కతీతంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేడశెట్టి సూర్యచంద్ర జిల్లా ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్ల దొర, మండల ఉపాధ్యక్షులు పుట్టపల్లి నీలాలమ్మ, కిషన్ మోర్చా అధ్యక్షులు సారపు వెంకన్న, బీజేవైఎం కార్యదర్శి కత్రం వెంకన్న దొర, పొడుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

హర్ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర-చింతపల్లి : భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు హర్ఘర్ తిరంగ్ యాత్ర కార్యక్రమాన్ని ప్రతి ఇంట నిర్వహించాలని ఆ పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆ పార్టీ పాడేరు నియోజకవర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు, శాసనసభ కో కన్వీనర్ జైతి ప్రభాకర్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోనంగి బాలయ్య పడాల్ లతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ హర్ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈనెల 13, 14 తేదీలలో ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరేయాలన్నారు. మండలంలో తిరంగ్ ర్యాలీ నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ జాతీయ భావాన్ని చాటి చెప్పాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా గ్రామాల్లో ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుల్ల శ్రీనివాసరావు, ఓబిసి జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, సోషల్ మీడియా కన్వీనర్ ఈశ్వరరావు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి పి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో వైద్య‌శాఖ తీరు మారదా...? సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు కావస్తున్నప్పటికీ మన్య ప్రాంతంలో గిరిజనులకు ఆ స్వాతంత్ర్య ఫలాలు నేటికీ దరి చేరకపోవడం బాధాకరంగా ఉందని, హైటెక్ యుగంలో ఉన్నామని చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మన్య ప్రాంతంలో మాత్రం వైద్య శాఖ తీరును మార్చలేకపోతున్నాయని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ మన్య ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మండల కేంద్రంలో 30 పడకల ఏరియా ఆసుపత్రి ఉన్నప్పటికీ నిపుణులైన వైద్యులు లేకపోవడంతో సకాలంలో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదన్నారు. అంతంతమాత్రంగా ఉన్న సిబ్బంది కూడా విధులలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో గిరిజనులకు వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. జీకే వీధి మండలంలోని సీలేరు మొదలు చింతపల్లి మండలంలోని కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ఈ రెండు మండలాలకు సంబంధించి 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, చింతపల్లిలో ఏరియా ఆసుపత్రి ఉన్నప్పటికీ గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు వైద్య సిబ్బంది ఉదాశీన వైఖరి అవలంబిస్తున్నారని. ఆమె ఆరోపించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో నిపుణులైన వైద్యాధికారులను నియమించినప్పటికీ ఏ ఒక్కరు చిత్తశుద్ధితో విధులు నిర్వహించకపోవడంతో నేటికీ మరణాలు సంభవిస్తున్నాయన్నారు. అంబులెన్స్ లు వెళ్లలేని మారుమూల ప్రాంతాల నుంచి ఎంతో ప్రయాసతో గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను డోలిమోతలతో కొండకోనలు, వాగులు, వంకలు దాటించి ఆసుపత్రులకు తీసుకువచ్చినప్పటికీ నిపుణులైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో మైదాన ప్రాంతాలకు తరలించిన గర్భిణీలు మార్గమధ్యలో మృత్యువాత పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఏరియా ఆసుపత్రి సూపరిండెండెంట్, వైద్యులు, వైద్య సిబ్బందిపై ఈ మధ్యకాలంలో ఆరోపణలు రావడంతో తాను ఆసుపత్రిని సందర్శించినప్పటికీ వారిలో ఎటువంటి మార్పు రాకపోవడం వలన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున జీకే విధి మండలం ఊబ పొలం గ్రామానికి చెందిన పరిమళ అనే గర్భిణి ప్రసవ వేదనతో ఆసుపత్రికి వచ్చినప్పటికీ మహిళా (గైనకాలజిస్ట్) వైద్య నిపుణులు లేకపోవడంతో మాతా శిశువులు మరణించడం జరిగిందని వివిధ పత్రికలలో కథనాలు రావడం తనను కలచివేసిందన్నారు. ఇన్నేళ్ల స్వాతంత్ర్య చరిత్రలో మన్య ప్రాంతంలో మాతా శిశు మరణాలను నియంత్రించ లేకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మన్యంలో నిపుణులైన వైద్యులను నియమించాలని, అదే క్రమంలో వారు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

సికెల్‌సెల్ ఎనేమియా నివారణ అవగాహన కళాజాత

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : సికిల్ సెల్ అనేమియా నివారణ అవగాహనతోటే సాధ్యమవు తుందని రేఖపల్లి ప్రాథమిక వైద్య అధికారి అనిల్ అన్నారు. శనివారం రేఖపల్లి ప్రధాన కూడలిలో నిర్వహించిన కళా జాతరలో సికిల్‌సెల్ ఎనీమియా గురించి గ్రామస్తులకు గిరిజన విద్యార్థినిలకు కళాజాత కళాకారులు వివరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి అంటువ్యాధి కాదని, ఒక వ్యక్తి నుండి ఒక వ్యక్తికి గాలి, నీరు, చర్మములైన వాటి ద్వారా రాదని ఆహార అలవాట్లు వల్ల సంభవించదని జన్యుపరంగా తల్లిదండ్రుల నుండి మాత్రమే సంక్రమిస్తుందని అన్నారు. . రాష్ట్ర ప్రభుత్వం ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో జీరో నుండి 45 ఏళ్ల మధ్య వయస్సున్న జనాభాకు అవగాహన కల్పించడం సార్వత్రిక నిర్ధారణ పరీక్షలు కౌన్సిలింగ్ ద్వారా ఈ వ్యాధిని అరికట్టడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడు తుందని అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి వారసత్వంగా వచ్చిన ఎర్ర రక్త కణాల రుగ్మతల సమూహం అని రక్తములో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి కారణమయ్యే జన్యువులు లోప బూయిష్టంగా మారతాయని. ఆక్సిజన్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాలలో హిమోగ్లోబిన్ కొడవలి కణాలుగా మారి తద్వారా ఏ భాగంలోనైనా కణజాలం, అవయవ వైకల్యానికి దారితీస్తుందని తెలియజేశారు. కొడవలి ఆకారంలో కణాలు మారడం వలన రక్తహీనత పరిస్థితులకు దారితీస్తుందని జన్యుల లోపం వలన దీనిని సికిల్ సెల్ ఎనిమియా అనే పిలవబడే తీవ్రమైన వ్యాధికి దారితీస్తుంది అని వివరించారు. ఈ వ్యాధి వచ్చిన వారిలో రక్తహీనత కళ్ళు పసుపు రంగులోకి మారడం తీవ్రమైన ఒళ్ళు నొప్పులు కలిగి ఉండడం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అలసట తరచుగా వచ్చే అంటూ వ్యాధులు, గర్భధారణ సమయంలో సమస్యలు అవయవ నష్టం అనగా వైకల్యం కలగవచ్చని తెలియజేశారు. ఈ వ్యాధి లక్షణాలు వచ్చినప్పుడు క్రమం తప్పకుండా వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని తరచూ నీళ్లు తాగుతూ ఉండాలని, సమతుల ఆహారం, పౌష్టికాహారం తీసుకోవాలని విపరీతమైన వాతావరణ పరిస్థితిలకు ఎదురు కాకుండా జాగ్రత్త తీసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పాటు చేసుకోవాలని ఎత్తైన ప్రదేశాలకు వెళ్లకూడదని తెలియజేశారు. ఈ వ్యాధిని నిర్ధారించడానికి ఎలక్ట్రోఫోరోసిస్ అనే రక్తపరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారించవచ్చని ఎవరైనా అనుమానితులు ఉన్నట్లయితే ఈ పరీక్ష చేయించు కుని చికిత్స పొందినట్లయితే ఈ వ్యాధిని నివారించడం ద్వారా వారి జీవనశైలి మెరుగుపడు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు,వైద్య సిబ్బంది , కళాజాతర కళాకారులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బడిదేవరకొండ గ్రానైట్ మైనింగ్ లీజును రద్దు చేయాలి

- సిపిఎం పార్టీ డిమాండ్
- లేనిచో ఆందోళన ఉధృతం

విశాలాంధ్ర-బెలగాం : స్థానిక సుందరయ్య భవనంలో శనివారం సిపిఎం పార్టీ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం. కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, స్థానిక ప్రజాభిప్రాయం, గ్రామ సభల అనుమతి లేని బడిదేవరకొండ మైనింగ్ లీజును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటం చేపడతామని తెలిపారు. పార్వతీపురం మండలం కోరి రెవెన్యూ పరిధిలో వెలగవలస దగ్గరలో గల బడిదేవరకొండ గ్రానైట్ మైనింగ్ కు 2016 లోనే లీజు లైసెన్స్ ఎం.ఎస్.పి గ్రానైట్ కంపెనీకి ఇవ్వడం జరిగిందని, సదరు మైనింగ్ చేయబోయే కొండ రిజర్వు ఫారెస్ట్ కు సంబంధించినదని గనుక లీజు లైసెన్స్ పై అటవీ శాఖ అధికారులు అభ్యంతరం చెప్పారన్నారు. రెవెన్యూ అటవీశాఖ ఉమ్మడి సర్వేలో ఆ భూమి ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ దేనిని తేల్చడం వలన, స్థానిక ప్రజలు ప్రజాసంఘాలు నిరసనలు, పోరాటంతో గ్రానైట్ లీజు లైసెన్సు 2017 లో రద్దు చేయడం జరిగిందన్నారు. అనంతరం మిస్టర్ అండ్ మిసెస్ ఎం.ఎస్.పి గ్రానైట్ కంపెనీ హైకోర్టుకు వెళ్ళిందని, హైకోర్టు తే14.4.2023దీన ఫారెస్టు డిపార్టుమెంటు అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత లైసెన్సు పునరుద్ధరణ చేయాలని చెప్పింది కానీ మైనింగ్ డిపార్ట్ మెంట్ ఫారెస్ట్ డిపార్ట్ మెంటును లెక్కలోకి తీసుకోకుండా ఏకపక్షంగా లైసెన్సును పునరుద్ధరించింద న్నారు. మొదట సర్వేలో అది ఫారెస్ట్ డిపార్ట్ మెంటుది కాగా తరువాత అది ప్రభుత్వానిదిగా ఎలా మారిందని, ఇందులో ఏదో మతలబు జరిగిందని సిపిఎం పార్టీ అభిప్రాయ పడుతుందన్నారు. బడిదేవరకొండ మూలంగా పార్వతీపురం మండలంలో చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో వర్షాలు పడుతున్నాయని, ఈ కొండకు మేఘం దిగింది అంటే వర్షం పడినట్లేనని, ఎటువంటి సాగునీటి వనరులు లేని పార్వతీపురం మండలంలో వర్షాలు పడుతున్నాయి అంటే అందుకు కారణం వాతావరణాన్ని ప్రభావితం చేసే బడిదేవర కొండేనని, ఈ కొండనే తీసేస్తే పార్వతీపురం ప్రాంతం భయంకరమైన కరువు బారిన పడుతుందని, ఆ కారణంగా బడిదేవరకొండ లైసెన్స్ రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. బడిదేవర కొండను ఈప్రాంత ప్రజలు అమ్మవారిగా కొలుస్తారని, అమ్మవారి దయతో వర్షాలు పడుతున్నాయని ప్రజలు విశ్వసిస్తున్నారని ప్రజల విశ్వాసాన్ని వమ్ముచేసి కంపెనీల లాభాలు కోసం కొండను తీసేయడం ప్రజల విశ్వాసాన్ని గాయపరచడమేనన్నారు. సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, పార్వతీపురం మండల కార్యదర్శి బంటు దాసు పాల్గొన్నారు.

అర్హులైన గిరిజన యువతకు ఉచిత డిస్సీ శిక్షణ

ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి మెగా డీ ఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో 300 మంది గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు డి ఎస్సీ ఉచిత కోచింగ్ ఇస్తున్నామని ఐటిడిఏ పి.ఓ. వి. అభిషేక్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేసారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు ఐటిడి ఏ పరిధిలోని 11 మండలాలకు చెందిన డిగ్రీ, బీ ఇడి/ ఇంటర్, డిఇడి, టెట్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. ఈనెల 12 వతేదీ నుండి ఐటిడి ఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ నుండి దరఖాస్తు ఫారాలను పొంద వచ్చని చెప్పారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 17వ తేదీ లోగా ఐటిడిఏ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. డిగ్రీ బిఇడి ,ఇంటర్,డి ఇడి, టెట్ పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగా ఫైనల్ జాబితాను ఈనెల 20 వ తేదీన ప్రకటిస్తామన్నారు. మెరిట్ ఆధారంగా ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఐటిడి ఏ నోటీస్ బోర్డులో పెడతామన్నారు. డి ఎస్సీ ఉచిత శిక్షణకు ఎంపికైన 300 మంది గిరిజన అభ్యర్థులకు సుమారు 75 నుండి 90 రోజులు విశాఖపట్నం టిసి ఆర్ అండ్ టి. ఎం లో అనుభవజ్ఞులైన శిక్షకులతో శిక్షణ అందిస్తా మన్నారు. శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మహిళా అభ్యర్థులకు 33 1/3 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు ఐటిడి ఏ అందిస్తున్న సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంచాలకులు సూచించారు. వారిని డి ఎస్సీ శిక్షణను ఇతర వివరాలకు గిరిజన సంక్షేమ ఉప 08935 250 833 ఫోన్ నంబర్లో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా యూటీఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మండల కేంద్రం సంతవలస ఎంపీపీ పాఠశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 50వ ఆవిర్భవ దినోత్సవని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కే రఘునాథ్ యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పోరాటంలో అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ కలిగిన సంఘంగా లక్షకు పైగా సభ్యత్వాలు కలిగి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో అగ్రగామిగా ఉందన్నారు. ఉపాధ్యాయ జీతాలను స్కేల్స్, స్కేల్ అప్గ్రేడేషన్, పదవి విరమణ వయసు పెంపు, ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీం, నోషనల్ ఇంక్రిమెంట్, అప్రెంటిస్ విధానం రద్దు, ఆన్ ట్రెయిన్డ్ ఉపాధ్యాయుల సమస్య పరిష్కారం, సిపిఎస్ రద్దుపై, 117 జీవో రద్దుపై పోరాటం చేస్తూ అగ్రభాగాన నిలిచిందనీ చెప్పారు. ఎయిడెడ్ టీచర్లకు నేరుగా చెల్లింపు, గిరిజన ఉపాధ్యాయుల జీతభత్యాల సమస్య పరిష్కారం, మున్సిపల్ ఉపాధ్యాయుల అనేక సమస్యలు పరిష్కారం చేయటంలో యుటిఎఫ్ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బాలకృష్ణ మాట్లాడుతూ యుటిఎఫ్ ప్రధాన కర్తవ్యం ఉపాధ్యాయుల సర్వీసు కాపాడటం, పెన్షనర్ల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలలను కాపాడటం ముఖ్యమని ఇదే యుటిఎఫ్ ప్రధాన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కన్నయ్య,మండల కార్యదర్శి, లింగన్న, దుక్కు మేఘనాథ్, శ్యాంసుందర్, కోశాధికారి యం.మోహన్, సీనియర్ నాయకులు ఏం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు చేరాలంటే సాహసాలు చేయాల్సిందే

తమ్మంగుల సర్పంచ్ లక్ష్మయ్య, వార్డు సభ్యుడు సింహాచలం

విశాలాంధ్ర-చింతపల్లి : గ్రామాలు చేరాలంటే సాహసాలు చేయాల్సిందేనని తమ్మంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య, కుడుము సారి పంచాయతీ వార్డు సభ్యుడు బోండా సింహాచలం అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా తమ పంచాయతీలలో అనేక గ్రామాలకు ఆధారమైన గొర్రెల మెట్ట కాలువ పొంగిపొర్లడంతో గ్రామాలు చేరెందుకు సాహసాలు చేయవలసిన పరిస్థితులు తలెత్తాయన్నారు. ఎన్నో ఏళ్లుగా గొర్రెల మెట్ట గ్రామ సమీప కాలువకు వంతెన నిర్మించాలని గత ప్రభుత్వాలకు ఎన్నోసార్లు వినతులు అందించడం జరిగిందన్నారు. ప్రతి ఏటా వర్షాల సమయంలో ఈ కాలువ పొంగి ప్రవహిస్తుందన్నారు. గత్యంతరం లేని గిరిజనులు ప్రాణాంతకంగా కాలువ పొంగి ప్రవహిస్తున్నప్పటికీ గ్రామాలు చేరేందుకు సాహసించక తప్పని పరిస్థితి నెలకొందని, అదే క్రమంలో ద్విచక్ర వాహనాలను సైతం డోలి మోత లతో వాగు దాటించవలసిన దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి తమ్మంగుల, కుడుము సారి పంచాయతీల గ్రామాలకు సంబంధించిన గొర్రెల మెట్ట కాలువపై వంతెన నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

ఇప్పలవలసలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని ఇప్పలవలస గ్రామంలో శనివారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి తెర్లి హేమాక్షిఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చేవ్యాదులు వాటిగురించి తీసుకోవలసిన జాగ్రత్తలు గ్రామస్తులకు తెలియజేశారు. చర్మ రోగాలు, వాత వ్యాధులు, మూలవ్యాధి,గ్యాస్ట్రిక్, ప్రవాహిక, శ్వాసవ్యాధులకు సంబంధించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు,ఆయుర్వేద సిబ్బంది ఎం. పైడితల్లి ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

ఎటపాక సీఐగా కన్నపరాజు

విశాలాంధ్ర-ఎటపాక : చింతూరు సబ్ డివిజన్ ఎటపాక సీఐగా ఎం.కన్నపరాజును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ ఇన్స్పెక్టర్స్ బదిలీలలో భాగంగా ఏపీ ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న కన్నపరాజును ఏలూరు రేంజ్ ఐజీ ఎటపాక సర్కిల్‌కి బదిలీ చేశారు.

డిజిటల్ పేమెంట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-బెలగాం : ప్రయాణీకులు ఇక నుంచి డిజిటల్ పేమెంట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఈస్టుకోస్టు రైల్వే చీఫ్ కమర్షియల్ అధికారి వినేష్ అన్నాదు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు రైల్వేశాఖలో పలు కీలక మార్పులు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగానే ప్రయాణికులు టిక్కెట్లు తీసుకొనే క్రమంలో నగదు రహిత, ఫోన్ పే గూగుల్ పే డిజిటల్ పేమంట్ ప్రక్రియను అమలులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రయాణీకులే మా దేవుళ్లు అన్న నినాదంతో రైల్వేశాఖ పలు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింద న్నారు. డిజిటల్ పేమంట్స్ వల్ల ప్రయాణీకుల ప్రయాణం సుఖవంతంగా జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. అలాగే ఆదివారం నుంచి గుంటూరు-రాయగడ రైలు సర్వీసు రాకపోకలు పునరుద్ధ రించడం జరిగిందన్నారు.

శ్రీరామా షుగర్ కేన్ సొసైటీ చైర్మన్, సభ్యులను అభినందించిన బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-సీతానగరం : శ్రీరామ షుగర్ కేన్ సోసైటీ చైర్మన్‌గా ఎన్నికైన సబ్బాన శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా ఎన్నికైన సాల హరిగోపాల్, బొన్నాడ శ్రీరాములునాయుడు, బలగ శ్రీనివాసరావులను బొబ్బిలి ఎంఎల్ఏ బేబీనాయన దుశ్శాలువా కప్పి అభినందించారు. ఎంఎల్ఏ బేబీనాయనకు వారంతా ధన్యవాదాలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పెంట సత్యం నాయుడు, రౌతు వేణుగోపాల నాయుడు, తెంటు వెంకట అప్పలనాయుడు, తేలు చంద్రశేఖర్, పెదభోగిలి పంచాయతీకి చెందిన జొన్నాడ తేరేజమ్మగరికయ్య, కె.అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, ఇజ్జాడ రాంబాబు చింతాడ సత్యనారాయణ, సబ్బాన శంకరరావు, సబ్బాన గోపాలం, సబ్బాన తిరుపతిరావు, మర్రాపు సతీష్, కొట్యాడ శంకరరావు, బురిడి శంకర్రావు, ఎన్ సతీష్,అంబటి సుధాకర్, అంబటి కన్నము నాయుడు చంద్రమౌళీశ్వరి, సబ్బాన శైలజ, బంకురు శ్రీకాంత్ జోత్స్న, బంకురు శ్రీకాంత్, డాక్టర్ వెంకట శివప్రసాద్ డాక్టర్ జయశ్రీ, లోకేష్ నాయుడులతోపాటు అప్పయ్యపేట గ్రామస్తులు పాల్గొని వారంతా అభినందనలు తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-మక్కువ : వాహన చోధకులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పి. నరసింహమూర్తి అన్నారు. స్థానిక సువర్ణముఖి నది వంతెన సమీపంలో శనివారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండా లన్నారు. పెండింగ్ చలానాలు తక్షణమే చెల్లించా లన్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణించడం సురక్షితమన్నారు. కార్యక్రమలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.